# నిశ్చయబుద్ధి విజయీరత్నాల యొక్క గుర్తులు .... 27-12-87

నిశ్చింతా చక్రవర్తిగా తయారు చేసేవారు, మాయా తుఫానులను దాటించే బాప్‌దాదా తన నిశ్చయబుద్ధి విజయీరత్నాలైన పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క నిశ్చయబుద్ధి విజయీరత్నాలైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క నిశ్చయం యొక్క గుర్తులు చూస్తున్నారు. నిశ్చయం యొక్క విశేష గుర్తులు - 1. ఎంత నిశ్చయమో అంతగా కర్మలో, వాణిలో ప్రతి సమయం ముఖంలో ఆత్మిక నషా కనిపిస్తుంది. 2. ప్రతి కర్మలో, ప్రతి సంకల్పంలో విజయం అనేది సహజంగా, ప్రత్యక్ష ఫలం రూపంలో అనుభవం అవుతుంది. శ్రమ రూపంలో కాదు; ప్రత్యక్ష ఫలంగా లేదా అధికార రూపంలో విజయం అనుభవం అవుతుంది. 3. తమ శ్రేష్ఠ భాగ్యం గురించి లేదా శ్రేష్ఠ జీవితం గురించి, బాబా మరియు పరివారం యొక్క సంబంధ సంపర్కాల ద్వారా ఒక శాతం కూడా సంశయం అనేది సంకల్పమాత్రంగా కూడా ఉండదు. 4. ప్రశ్నార్థకాలు సమాప్తి అయిపోతాయి, బిందువై ప్రతి విషయంలో బిందువు పెట్టే వారిగా ఉంటారు. 5. నిశ్చయబుద్ధి అయిన వారు ప్రతి సమయం స్వయాన్ని నిశ్చింతా చక్రవర్తిగా సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకుంటారు అంటే మాటిమాటికి స్మృతిలోకి తీసుకురావలసిన శ్రమ చేయనవసరం లేదు. నేను చక్రవర్తిని అని చెప్పవలసిన శ్రమ కూడా చేయనవసరం లేదు, సదా స్థితి యొక్క శ్రేష్ఠ ఆసనం లేదా సింహాసనంపై స్థితులై ఉంటారు. లౌకిక జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవుతుంది. అది దుఃఖం అయినా లేదా సుఖం అయినా కానీ ఆ స్థితి యొక్క అనుభూతిలో స్వతహాగానే ఉంటారు. నేను సుఖిని లేదా నేను దుఃఖిని అని మాటిమాటికి శ్రమించనవసరం లేదు. నిశ్చింతా చక్రవర్తి స్థితి యొక్క అనుభవం స్వతహాగా మరియు సహజంగా ఉంటుంది. అజ్ఞాని జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవుతుంది కానీ శక్తిశాలి అలౌకిక బ్రాహ్మణ జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవ్వదు; నిశ్చింతా చక్రవర్తి యొక్క స్థితి ద్వారా లేదా శ్రేష్ఠ స్థితి ద్వారా లేదా బాప్‌దాదా లభించిన జ్ఞానం యొక్క శక్తి లేదా ప్రకాశం ద్వారా లేదా స్మృతి శక్తి ద్వారా, దీనినే బాప్‌దాదా ద్వారా లభించిన జ్ఞాన యోగాల యొక్క వారసత్వం అని అంటారు, బ్రాహ్మణ జీవితంలో లభించిన ఈ వారసత్వం ద్వారా లేదా సద్గురువు యొక్క వరదానం ద్వారా లేదా భాగ్యవిధాత ద్వారా ప్రాప్తించిన శ్రేష్ఠ భాగ్యం ద్వారా స్థితి తయారవుతుంది. పరిస్థితి ఆధారంగా స్థితి ఉంటే శక్తిశాలి ఎవరు అయ్యారు? పరిస్థితి శక్తిశాలి అయిపోతుంది. పరిస్థితి ఆధారంగా స్థితి తయారు చేసుకునేవారు ఎప్పుడూ కూడా అచంచలంగా, స్థిరంగా ఉండలేరు. అజ్ఞాని జీవితంలో ఇప్పుడిప్పుడే చూస్తే సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు, ఇప్పుడిప్పుడే నిద్రపోతారు. అదేవిధంగా అలౌకిక జీవితంలో ఇటువంటి అలజడికర స్థితి ఉండదు. పరిస్థితి ఆధారంగా స్థితి తయారయ్యేవారిగా ఉండరు; మీ వారసత్వం లేదా వరదానం ఆధారంగా లేదా మీ శ్రేష్ఠ స్థితి ఆధారంగా పరిస్థితిని మార్చేవారిగా ఉంటారు. నిశ్చయబుద్ధి అయిన వారు ఈ కారణంగానే నిశ్చింతా చక్రవర్తులు. ఎందుకంటే ఏదైనా అప్రాప్తి లేదా లోటు ఉంటేనే చింత ఉంటుంది. సర్వ ప్రాప్తి స్వరూపులు, మాస్టర్ సర్వశక్తివంతులు అయితే ఇక ఏ విషయం గురించి చింత ఉంటుంది? 6. నిశ్చయబుద్ధి అనగా సదా బాబాకి బలిహారం అయిపోయేవారు. బలిహారం అనగా సర్వస్వ సమర్పణ, సర్వ

Created by Universal Document Converter

వంశ సహిత సమర్పణ. దేహాభిమానంలోకి తీసుకువచ్చే వికారాల యొక్క వంశం అయినా, దేహ సంబంధాల యొక్క వంశం అయినా, దేహం యొక్క వినాశి పదార్థాలపై కోరికల వంశం; సర్వ వంశం అనగా ఇవన్నీ వచ్చేస్తాయి. సర్వ వంశ సమర్పణ అనినా లేదా సర్వస్వ సమర్పణ అనినా ఒకటే. సమర్పణ అవ్వటం అంటే మధువనానికి వచ్చేసి ఉండిపోవటం లేదా సేవాకేంద్రాలకు వచ్చేయటం కాదు, సేవార్థం మిమ్మల్ని అర్పణ చేసుకుంటున్నారు కనుక ఇది కూడా ఒక మెట్టు కానీ సర్వ వంశ సహితంగా అర్పితం అయిపోవటం అనేది గమ్యం. ఒక మెట్టు ఎక్కేశారు కానీ గమ్యానికి చేరుకునే నిశ్చయబుద్ధి అయిన వారి గుర్తు – మూడు వంశ సహితంగా అర్పణ అవ్వటం. మూడు విషయాలు స్పష్టంగా తెలుసు కదా! వంశం ఎప్పుడు సమాప్తి అవుతుందంటే స్వప్నం లేదా సంకల్పమాత్రంగా కూడా అంశం లేనప్పుడు. అంశం ఉంటే వంశం అయిపోతుంది. అందువలన సర్వస్వ త్యాగి యొక్క పరిభాష చాలా గుహ్యం. ఇది కూడా మరలా ఎప్పుడైనా చెప్తాను. 7. నిశ్చయబుద్ధి అయిన వారు సదా నిశ్చింతగా ఉంటారు, ప్రతి విషయంలో విజయం ప్రాప్తిస్తుంది అనే నషాలో నిశ్చింతగా అనుభవం చేసుకుంటారు. నిశ్చయం, నిశ్చింత మరియు నిశ్చితం. వీటిని ప్రతి సమయం అనుభవం చేసుకుంటారు. 8. వారు సదా స్వయం కూడా నషాలో ఉంటారు మరియు వారి నషాని చూసి ఇతరులకు కూడా ఆత్మిక నషా అనుభవం అవుతుంది.

నిశ్చయబుద్ధి అయిన వారి యొక్క లేదా ఆత్మిక నషాలో ఉండేవారి గుర్తులు ఏవిధంగా ఉంటాయి? మొదటి విషయం – ఎంత శ్రేష్ట నషాయో అంత నిమిత్త భావం అనేది జీవితం యొక్క ప్రతి చరిత్రలో ఉంటుంది. నిమిత్త భావం యొక్క విశేషత కారణంగా నిర్మాన బుద్ధి కలిగి ఉంటారు. ఎంతగా నిర్మాన బుద్ధి ఉంటుందో అంతగా నిర్మాణం, నవనిర్మాణం అని అంటారు కదా అందువలన బుద్ధిపై ధ్యాస పెట్టాలి. వారి బుద్ధి నవ నిర్మాణం చేసేదిగా ఉంటుంది. కనుక నిర్మానంగా ఉంటారు మరియు నిర్మాణం కూడా అవుతుంది. ఈ విశేషతలు ఉన్నవారినే నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. నిమిత్తం – నిర్మానం – నిర్మాణం. నిశ్చయబుద్ధి అయిన వారి భాష ఏవిధంగా ఉంటుంది? నిశ్చయబుద్ధి అయిన వారి భాష మధురంగా ఉండటం అనేది సాధారణ విషయమే కానీ వారి మాటలో ఉదారత ఉంటుంది. ఉదారత అంటే సర్వాత్మలను ముందుకి తీసుకువెళ్ళాలనే ఉదారత. మొదట మీరు అంటారు; నేను – నేను అని అనరు. ఉదారత అనగా ఇతరులను ముందు పెట్టడం. బ్రహ్మాబాబా సదా జగదాంబను లేదా పిల్లలను ముందు పెట్టారు – నా కంటే ప్రవీణులు జగదాంబ లేదా ఈ పిల్లలు అని అనేవారు. ఇది ఉదారత యొక్క భాష. ఎక్కడ ఉదారత ఉంటుందో మరియు స్వయం ముందు ఉండాలనే భావన ఉండదో అక్కడ డ్రామానుసారం స్వతహాగానే మనస్సు కోరుకున్న ఫలం తప్పక లభిస్తుంది. స్వయం ఎంతగా కోరికంటే ఏమిటో తెలియని స్థితిలో (ఇచ్ఛా మాత్రం అవిద్యా) ఉంటారో అంతగా అటువంటి వారినే బాబా మరియు పరివారం మంచివారిగా, యోగ్యమైనవారిగా భావించి ముందు పెడతారు. ముందు మీరు అని మనస్సుతో అనేవారు వెనుక ఉండరు. మనస్సుతో ముందు మీరు అని అంటే సర్వుల ద్వారా ముందు మీరే ఉంటారు.కానీ కోరిక కలిగిన వారిగా ఉండకూడదు. నిశ్చయబుద్ధి అయిన వారి భాష ఉదారతతో ఉంటుంది, సంతుష్టత యొక్క భాష, సర్వుల కళ్యాణం యొక్క భాషగా ఉంటుంది. ఇటువంటి భాషలో మాట్లాడేవారినే నిశ్చయబుద్ధి విజయీ

Created by Universal Document Converter

అని అంటారు. అందరూ నిశ్చయబుద్ధియే కదా? ఎందుకంటే నిశ్చయమే పునాది. కానీ ఎప్పుడైతే పరిస్థితులు, మాయ, సంస్కారాలు, భిన్న భిన్న స్వభావాల యొక్క తుఫాను వస్తుందో అప్పుడే నిశ్చయం యొక్క పునాది ఎంత గట్టిగా ఉందో అర్ధమవుతుంది. ఈ పాత ప్రపంచంలో రకరకాలైన తుఫానులు ఎలా అయితే వస్తాయో అదేవిధంగా ఇక్కడ కూడా రకరకాల తుఫానులు వస్తాయి. తుఫాను ఏమి చేస్తుంది? మొదట ఎగరేస్తుంది తర్వాత పడేస్తుంది. అదేవిధంగా ఈ తుఫాను కూడా మొదట తన వైపుకి ఆకర్షించుకుని బాగా ఎగరవేస్తుంది అంటే అల్పకాలిక నషాలోకి చాలా పైకి తీసుకువెళ్తుంది; ఎందుకంటే ఏ ప్రాప్తి లేకుండా నా వైపు ఆకర్షితం అవ్వరు అని మాయకి కూడా తెలుసు. అందువలన మొదట కృత్రిమ ప్రాప్తి ఆధారంగా ఎగరవేస్తుంది ఆ తర్వాత పడిపోయేకళలోకి క్రిందకి తీసుకు వచ్చేస్తుంది. చతురమైనది. కానీ నిశ్చయబుద్ధి అయిన వారి దృష్టి త్రినేత్రిగా ఉంటు ంది, మూడవ నేత్రంతో మూడు కాలాలను చూస్తారు అందువలన ఎప్పుడూ మోసపోరు. కనుక తుఫాను సమయంలోనే నిశ్చయానికి పరీక్ష ఉంటుంది. తుఫానులు పెద్ద పెద్ద పాత వృక్షాలను కూడా పెకిలించి వేస్తాయో అదేవిధంగా ఈ మాయా తుఫానులు కూడా నిశ్చయం యొక్క పునాదిని పెకిలించి వేయడానికి ప్రయత్నిస్తాయి. కానీ ఫలితంలో చూస్తే పెకలించబడేది తక్కువ కానీ చలించేది ఎక్కువగా ఉంది. కదలటం ద్వారా కూడా పునాది బలహీనపడుతుంది. ఇటువంటి సమయంలో మీ నిశ్చయం యొక్క పునాదిని పరిశీలించుకోండి. నిశ్చయం పక్కాగా ఉందా? అని మామూలుగా ఎవరినైనా అడిగితే ఏమంటారు? చాలా బాగా ఉపన్యసిస్తారు. ఇలా నిశ్చయంలో ఉండటం కూడా మంచిదే కానీ సమయానికి నిశ్చయం కదలుతుంది అంటే నిశ్చయం కదలటం అంటే జన్మ జన్మల ప్రాలబ్దం కదలటం. అందువలన తుఫానుల సమయంలో పరిశీలించుకోండి – అంటే ఎవరైనా హద్దులోని గౌరవ మర్యాదలు ఇవ్వకపోయినా లేదా వ్యర్ధ సంకల్పాల రూపంలో మాయా తుఫాను వచ్చినా, ఏదైనా కోరిక పూర్తి కాకపోయినా ఇటువంటి సమయంలో కూడా నిశ్చయం ఉంటుందా? సమర్ధ తండ్రి యొక్క సమర్ధ ఆత్మను అనే స్మృతి ఉంటుందా లేక వ్యర్ధం సమర్ధంపై విజయం పొందుతుందా? ఒకవేళ వ్యర్ధం విజయం పొందితే నిశ్చయం యొక్క పునాది కదులుతుంది కదా! అప్పుడు సమర్ధ ఆత్మకి బదులు స్వయాన్ని బలహీన ఆత్మగా అనుభవం చేసుకుంటారు, మానసికంగా బలహీనం అయిపోతారు అందువలనే తుఫానులు వచ్చిన సమయంలో పరిశీలించుకోండి అని చెప్తున్నాను. హద్దులోని పేరు – గౌరవాలు, నేను అనే భావం ఆత్మిక గౌరవం నుండి క్రిందకి తీసుకువచ్చేస్తాయి. హద్దులోని ఏ కోరిక అయినా కానీ ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితి నుండి, నిశ్చయం నుండి క్రిందకి తీసుకువచ్చేస్తుంది. కనుక నిశ్చయం అంటే నేను శరీరాన్ని కాదు, ఆత్మను అని అనుకోవటం కాదు; నేను ఎటువంటి ఆత్మను? అనే నషా లేదా స్వమానం సమయానికి అనుభవం అవ్వాలి అటువంటి వారినే నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. ఏ పరీక్ష లేకుండా నేను పాస్‌విత్‌ఆనర్ అయిపోయాను అని అంటే ఎవరు ఒప్పుకుంటారు? సర్టిఫికెట్ కావాలి కదా? ఎవరు ఎంత పాస్ అయిపోయానా కానీ, డిగ్రీ తీసుకున్నా కానీ సర్టిఫికెట్ తీసుకోనంత వరకు దానికి విలువ ఉండదు కదా! పరీక్ష సమయంలో పరీక్షలో పాస్ అవ్వాలి, బాబా నుండి మరియు పరివారం నుండి సర్టిఫికెట్ తీసుకోవాలి అప్పుడే వారిని నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. అర్ధమైందా? అందువలన పునాదిని కూడా పరిశీలించు కుంటూ ఉండండి. నిశ్చయబుద్ధి అయిన వారి విశేషతలు విన్నారు కదా! ఎటువంటి సమయమైనా

Created by Universal Document Converter

అటువంటి ఆత్మిక నషా జీవితంలో కనిపించాలి. కేవలం మీ మనస్సే సంతోషం అవ్వటం కాదు, ప్రజలు కూడా సంతోషపడాలి. అవును, వీరు నషాలో ఉండే ఆత్మ అని అందరూ అనుభవం చేసుకోవాలి. కేవలం మనస్సుకి ప్రియంగానే కాదు; లోక ప్రియంగా మరియు బాబాకి ప్రియంగా అవ్వాలి. అటువంటి వారినే విజయీ అని అంటారు. మంచిది.

**నిశ్చయబుద్ధి విజయీరత్నాలందరికీ, నిశ్చింతా చక్రవర్తి పిల్లలకు, విజయం నిశ్చితం అనే నషాలో ఉండే ఆత్మలకు, తుఫానులన్నింటినీ దాటి తుఫానులను కానుకగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా అచంచలంగా, స్థిరంగా, ఏకీరస స్థితిలో స్థితులయ్యే వారికి, నిశ్చయబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## క్రొత్త సంవత్సరం - బాబా సమానంగా అయ్యే సంవత్సరం ..... 31-12-87

**సదా దిల్‌కుష్ మిఠాయి (మనస్సుని సంతోషం చేసే మిఠాయి) తినిపించే బాప్‌దాదా ఫరిస్తాగా అయ్యే పురుషార్థం చేసే పిల్లలతో మాట్లాడుతున్నారు :-**

ఈ రోజు త్రిమూర్తి తండ్రి మూడు సంగమాలను చూస్తున్నారు. 1. బాబా మరియు పిల్లల యొక్క సంగమం 2. ఈ యుగమే సంగమయుగం. 3. ఈ సంవత్సరం యొక్క సంగమం. మూడు సంగమాలకు విశేషత ఉంది. ప్రతి సంగమం పరివర్తనకు ప్రేరణ ఇచ్చేది. సంగమయుగం విశ్వ పరివర్తనకు ప్రేరణ ఇస్తుంది. బాబా మరియు పిల్లల యొక్క సంగమం సర్వ శ్రేష్ఠ భాగ్యాన్ని మరియు సర్వశ్రేష్ఠ ప్రాప్తులను అనుభూతి చేయించేది.అలాగే సంవత్సరం యొక్క సంగమం నవీనతకు ప్రేరణ ఇచ్చేది. మూడు సంగమాలు చాలా గొప్పవి. ఈ రోజు దేశ విదేశీ పిల్లలందరూ విశేషంగా పాతప్రపంచం యొక్క క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా సాకారరూపధారి మరియు ఆకారీరూపధారి అయ్యి బుద్ధి యొక్క విమానం ద్వారా చేరుకున్న పిల్లలను చూస్తున్నారు, మరియు క్రొత్త సంవత్సరం జరుపుకునే వజ్రతుల్యమైన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే పిల్లలందరూ వజ్రతుల్యమైన జీవితాన్ని తయారు చేసుకుంటున్నారు. డబల్ హీరోలు అయ్యారు కదా! 1. బాబా యొక్క అమూల్య రత్నాలు, వజ్రతుల్యమైన హీరోలు. 2. హీరో పాత్ర అభినయించే హీరోలు. అందువలననే బాప్‌దాదా ప్రతి సెకను, ప్రతి సంకల్పం, ప్రతి జన్మ యొక్క అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు. శ్రేష్ఠాత్మలైన మీకు కేవలం ఈరోజే శుభాకాంక్షలు ఇచ్చుకునే రోజు కాదు కానీ ప్రతీ సమయం శ్రేష్ఠ భాగ్యం, శ్రేష్ఠ ప్రాప్తి లభిస్తున్న కారణంగా ప్రతి సమయం మీరు బాబాకి శుభా కాంక్షలు చెప్తున్నారు మరియు బాబా పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తూ ఎగిరే కళలోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రొత్త సంవత్సరంలో ఇదే విశేష నవీనత జీవితంలో అనుభవం చేసుకుంటూ ఉండండి-ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో బాబాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు, కానీ పరస్పరం సంబంధ,సంపర్కంలోకి బ్రాహ్మణ ఆత్మ వచ్చినా లేదా అజ్ఞానీ ఆత్మ వచ్చినా కానీ బాబా సమానంగా ప్రతీ సమయం ప్రతీ ఆత్మ పట్ల మనస్సు ద్వారా సంతోషం యొక్క శుభాకాంక్షలు లేదా అభినందనలు రావాలి. ఎవరు ఏవిధంగా ఉన్నా కానీ మీ సంతోషం

Created by Universal Document Converter